తెలుగు సాహితీ కీర్తి మకుటం సినారె

● ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

సినారె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు,మీలా మహదేవ్

బొడ్రాయిబజార్, జూలై 28 : తెలుగు సాహితీ కీర్తి మకుటం డాక్టర్ సి.నారాయణరెడ్డి అని ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ అన్నారు. డాక్టర్ సినారె 93వ జయంతి సందర్భంగా జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక శ్రీగ్రాండ్ హోటల్లో నిర్వహించిన స్వరాభి షేకం పాటల విభావరి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సినారె రాసిన 3,500 గీతాలు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. అనంతరం కళావేదిక అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి వెంకటేశ్వర్లు, గుండా రమేశ్, గాయని గాయకులు ఎం.సరిత, పసు పులేటి సుజాత, వి.విజయ బృందం సినారె రచించిన పాటలను పాడి అలరించారు. అంతకు ముందు సినారే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవయిత్రి ఎన్‌సీ.రోజా, హమీద్‌ఖాన్, బాలభవన్ సూపరింటెండెంట్ బి.రాధాకృష్ణా రెడ్డి, నాగవెల్లి ప్రభాకర్, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

హాలియా, జూలై 28 : హాలియాలోని నాగార్జున ఉన్నత పాఠశాలకు చెందిన 2006-07 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం హాలియాలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. 17 ఏండ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. అనంతరం తమతో విద్యనభ్యసించి మృతి చెందిన విద్యార్థుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మనాది రవీందర్, యాద సతీశ్, సైదానాయక్, చాపల శ్రీనివాస్, కరీం, ఎల్లయ్య, సునీల్, సత్యనారాయణ, రాము, రమేశ్ పాల్గొన్నారు.

గీత కార్మికుల కోసం తగిన బడ్జెట్ కేటాయించాలి

● గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస్, కోటయ్య

సమావేశంలో మాట్లాడుతున్న కొండ కోటయ్య

బొడ్రాయిబజార్, జూలై 28 : గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శులు బొమ్మగాని శ్రీనివాస్, కొండ కోటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో నిర్వహించిన సంఘం కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గీత వృత్తిని ప్రోత్సహించడానికి రూ. వెయ్యి కోట్లు కేటాయించి, గీత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేలా వైద్య, విద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జిల్లాలో కాల పరిమితి తీరిన సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని, తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదెకరాల స్థలాన్ని సొసైటీలకు అందించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు ధర్మభిక్షం విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరి దోరేపల్లి శంకర్, పాలకూరి బాబు, బూర వెంకటేశ్వర్లు, తొట్ల ప్రభాకరన్, అనంతుల జానయ్య, బొడ్డు రామచంద్రు, పెద్దపోలు విష్ణుమూర్తి, తండ నర్సయ్య, కొడ వెంకయ్య పాల్గొన్నారు..

ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

● టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

బొడ్రాయిబజార్, జూలై 28 : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ప్రధాని మోదీ మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు. ఆగస్టు 6న ఢిల్లీలో టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ నిర్వహించనున్న దీక్ష కరపత్రాలను ఆదివారం స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. దీక్షకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం సూర్యాపేట, కోదాడ నియోజక వర్గాల ఇన్‌చార్జిలు బొజ్జ పరశురాములు మాదిగ, పోలంపల్లి శ్రీనివాస్, నాయకులు పిడమర్తి సంపత్, శ్రీకాంత్, శివ, ప్రేమ్‌కుమార్, బి.రాజు, గణేశ్, సన్ని, కనుకు ప్రవీణ్, చాగంటి మురారి పాల్గొన్నారు.

అర్చకుడు లక్ష్మీనరసింహ స్వామిని సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

శాస్త్రీయ పూజా విధానంపై శిక్షణ

నేరేడుచర్ల, జూలై 28 : ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో శాస్త్రీయ పూజా విధానంపై పట్టణంలోని శివాలయంలో మహిళలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. నిత్యం ఇంట్లో చేసే పూజను శాస్త్రీయ పద్ధతిలో చేసే విధానంపై ఐదు రోజులుగా అర్చకులు నందుల లక్ష్మీనరసింహశాస్త్రి మహిళలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా లక్ష్మీనరసింహ శాస్త్రిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బంటు శ్రీనివాస్, ఒరువాల అనిత, వాసవి, వనితా క్లబ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

బోనంతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

బోనం మెత్తిన నందికొండ

నందికొండ, జూలై 28 : నందికొండ పైలాన్‌కాలనీలోని శ్రీ పోచమ్మ దేవాలయంలోని అమ్మవారికి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించా రు. ఉద యం నుంచి భక్తులు అమ్మవారి దర్శనంకు బారు లు తీరి తమ మొక్కులను చెల్లించుకున్నారు.భక్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సర్పించారు. భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా పోలీస్, ఆలయ కమిటీ సభ్యులు భద్రత చర్యలను తీసుకున్నారు.

నేరేడుచర్లలో హోంగార్డుల అక్రమ వసూళ్లు

● వీధి వ్యాపారుల నుంచి కూరగాయలు, వస్తువులు తీసుకొని డబ్బులు ఎగనామం
● షాపు నిర్వాహకురాలు నిలదీయడంతో వెలుగుచూసిన వారి ఆగడాలు

నేరేడుచర్ల, జూలై 28 : అవినీతిని అరికట్టాల్సిన పోలీసులే అక్రమ వసూళ్లకు పాల్పడుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ముగ్గురు హోంగార్డులు వీధి వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతుండడంతో వ్యాపారులు బెంబేలెత్తుతున్నారు. బతుకు దెరువు కోసం రోడ్డు మీద కూరగాయలు, పండ్లు, పాలు, పెరుగు, కొబ్బరి బొండాలు విక్రయించుకునే వారు, బజ్జీల బండ్ల వారి వద్దకు వెళ్లి వారిని బెదిరిస్తూ వారి వద్ద ఉన్న వస్తువులను ఉచితంగా తీసుకొని వెళ్తున్నారని వ్యాపారులు వాపోతున్నారు. పోలీస్ స్టేషన్ విధులు నిర్వహించడానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే సిబ్బందికి వంట చేస్తున్నారని, అందుకోసం ప్రతి రోజూ కూరగాయలు ఇవ్వాల్సిందే అంటూ బలవంతంగా తీసుకుపోతున్నారని, వారికి నచ్చిన కూరగాయలు తూకం లేకుండానే సంచిలో వేసుకొని వెళ్తున్నారని, ఇవ్వని వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని కూరగాయల వ్యాపారులు పేర్కొంటున్నారు.

కొన్నదానికి డబ్బులివ్వాలంటూ నిలదీత

హుజూర్‌నగర్ రోడ్డులోని పెట్రోల్ బంక్ ఎదుట ఉన్న కూరగాయల దుకాణం వద్దకు ఆదివారం హోంగార్డు వచ్చి కూరగాయలు ఇవ్వాలంటూ అడిగి సంచిలో వేసుకున్నాడు. అయితే గతంలోనే మూడు సార్లు ఉచితంగా కూరగాయలు తీసుకెళ్లడంతో ఇలా ఎన్నిసార్లు చేస్తారు,కూరగాయలకు డబ్బులు ఇవ్వాలని దుకాణం నిర్వహిస్తున్న మహిళ సదరు హోంగార్డును అడిగింది. ''మేము డబ్బులు ఇవ్వం.. నువ్వు స్టేషన్‌కు రా'' అంటూ సదరు హోంగార్డు చెప్పడంతో ఆగ్రహించిన మహిళ ''పోలీస్ స్టేషన్‌కు పోదాం పదా.. నేనూ కూడా వస్తా.. ఎన్ని సార్లు ఫ్రీగా తీసుకువెళ్తారు. మేము రోడ్డుమీద నానా కష్టాలు పడి వ్యాపారం చేసుకుంటుంటే ఇలా బెదిరించి తీసుకుంటున్నారు.'' అంటూ అతడి వద్ద నుంచి కూరగాయల సంచి లాక్కుంది. పరిసర ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తుండడంతో చేసేది లేక సదరు హోంగార్డు రూ. 150 విలువ గల కూరగాయలకు రూ.100 చేతిలో పెట్టి వెళ్లిపోయాడు. మిగిలిన డబ్బులు అడుగుతుంటే పట్టించుకోకుండా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ విషయంపై దుకాణదారులను పలుకరిస్తే పట్టణంలోని చాలా మంది వీధి వ్యాపారుల వద్ద నుంచి హోంగార్డులు బెదిరించి వస్తువులు తీసుకెళ్తున్నారని వాపోయారు. కొత్తగా వచ్చిన ముగ్గురు హోంగార్డులే ఈ దందాను నడుపుతున్నారనే ఆరోపణలు విన వస్తున్నాయి. వారం రోజులుగా ఈ అక్రమ దందాపై పట్టణంలో జోరుగా చర్చ సాగుతున్నది. బతుకు దెరువు కోసం వీధి వ్యాపారం చేసుకునే వారి నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న హోంగార్డులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తప్పు చేస్తే చర్యలు : ఎస్‌ఐ

హోంగార్డులు వీధి వ్యాపారులను వేధిస్తున్నారనే విషయంపై నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్‌ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదన్నారు. ఒక వేళ వారు తప్పు చేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఇంటి ఆవరణలో పార్క్ చేసిన బైక్‌ల నుంచి పెట్రోల్ చోరీ

చిలుకూరు, జూలై 28: చిలుకూరులో పెట్రోల్ దొంగలు హల్‌చల్ సృష్టిస్తున్నారు. చిలుకూరు బస్టాండ్ సెంటర్‌లోని మూడు ఇండ్ల బయట నిలిపి ఉంచిన 8 వాహనాల నుంచి శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ దొంగతనం చేశారు. బైక్ పెట్రోల్ ట్యాంక్ దగ్గర ఉన్న పైపును తీసి పెట్రోల్ తస్కరించారు. ఆదివారం ఉదయం బైక్‌లు స్టార్ట్ కాక పోవడంతో తమ వాహనాల్లోని పెట్రోల్ ఎవరో ఎత్తుకెళ్లినట్లు బాధితులు గుర్తించి చిలుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బధిరుల పాఠశాలలో అన్నదానం

బొడ్రాయిబజార్, జూలై 28 : సూర్యాపేటకు చెందిన వస్త్ర వ్యాపారి గండూరి ప్రభాకర్ ఆదివారం జిల్లా కేంద్రంలోని అపూర్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గండూరి మాన్విత్, గండూరి అనిత, పాఠశాల నిర్వాహకులు మదనాచారి, సరిత పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు : సీపీఐ

తిరుమలగిరి, జూలై 28 : ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు ప్రజా సమస్యలు విస్మరిస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. నాణ్యతలేని రేషన్ బియ్యం ఇవ్వడం వల్లే అవి పక్కదారి పడుతున్నాయన్నారు. పేదలకు ఉచిత విద్య,వైద్యం, యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర సభ్యులు ఎల్లెంల యాదగిరి, కంబాల శ్రీనివాస్, దేవర మల్లేశ్వరి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కొటమ్మ, మండల కార్యదర్శి ఫయాజ్, జంపాల మల్లయ్య, ఎండీ ఎక్బాల్ పాల్గొన్నారు.

'బీసీ కులగణన చేపట్టాలి'

నూతనకల్, జూలై 28 : బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు కాస శంకర్‌యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా బీసీ కులగణన చేపట్టడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి దానిని అమలు చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తుడడంతో గ్రామల్లో అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు ఏడుకొండలు, రాఘవేంద్ర, రాజేశ్, లింగస్వామి, జానకిరాములు, హనుమంతు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలి

● మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి

నూతనకల్, జూలై 28 : రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పంటల బీమా పథకానికి సంబంధించిన నిబంధనలు నేటికీ విడుదల చేయకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ రైతులకు ఆర్థిక భరోసా కల్పించలేదన్నారు. సమావేశంలో నాయకులు వెంకన్న, సైదులు, వెంకటరెడ్డి, వీరమల్లు, చంద్రయ్య, అవిలయ్య, యాదగిరి పాల్గొన్నారు.

పోయిన ఫోన్ రికవరీ

నాగారం, జూలై 28 : నాగారం మండలం పేరబోయినగూడెం గ్రామానికి చెందిన తీగుళ్ల ప్రశాంత్ ఈ నెల ఒకటో తేదీన నాగారం ఎక్స్‌రోడ్ వద్ద రూ. 20వేల విలువైన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఐఎంఈఐ నంబర్ ఆధారం సిగ్నల్ ట్రేస్ చేయగా జనగాంకు చెందిన వ్యక్తివద్ద ఉన్నట్లు గుర్తించారు. ఆ ఫోన్‌ను శనివారం అతడి నుంచి రికవరీ చేశారు. ఆదివారం ఏఎస్‌ఐ వెంకటరాములు బాధితుడిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అతడి ఫోన్‌ను అప్పగించారు.

రాజకీయ పార్టీల్లో బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

● రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్

బొడ్రాయిబజార్, జూలై 28 : రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష పదవులను బలహీన వర్గాలకే ఇవ్వాలని టీఎమ్మార్పీఎస్ జాతీయ కన్వీనర్ తప్పెట్ల శ్రీరాములు, విశ్రాంత తాసీల్దార్ భద్రయ్య, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిద్దార్థ పాఠశాలలో సామాజిక న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల్లో సామాజిక న్యాయం అంశంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పార్టీ కార్యక్రమాల్లో కింది స్థాయి నుంచి పైస్థాయి జెండాలు మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులను అన్ని పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవులను అగ్ర కులాల వారు మాత్రమే తీసుకుంటున్నారని పేర్కొన్నారు. సమావేశంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌నాయక్, బీసీసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల్ల నర్సింహ, రజక సంఘం రాష్ట్ర నాయకుడు సట్టు నాగయ్య, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచుకొమ్ముల వెంకట్, నాయకులు జాన య్య, అయోధ్య, అంజమ్మ, అన్నపర్తి పద్మ, నాగయ్య, మంగ్తనాయక్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రప్రభుత్వం

గరిడేపల్లి, జూలై 29 : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం సవరణల పేరిట కాలరాస్తున్నదన్నారు. సోమవారం కోదాడలోని సంఘం కార్యాలయంలో జరుగనున్న జిల్లా స్థాయి కౌన్సిల్ సమావేశానికి ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో సంఘం మండలాధ్యక్షుడు బెజ్జం రమేశ్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు మస్తాన్, అప్పాచారి, ఆనందరావు, నాగయ్య, రవి, వీరయ్య, తిరుపయ్య పాల్గొన్నారు.

ఆగస్టు 11న ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

సూర్యాపేట అర్బన్, జూలై 28 : హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించే సివిల్స్, ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆగస్టు 11న పరీక్ష నిర్వహించనున్నట్లు స్టడీ సర్కిల్ సూర్యాపేట డైరెక్టర్ చిట్టిపాక రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారి హాల్‌టికెట్లను ఆగస్టు 7 నుంచి TSSTUDYCIRCLE.CO.IN వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంటాయని, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష అనంతరం మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పించి ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

ఆసరా పింఛన్లలో చిల్లర దందా

రూ.6 ఎగవేస్తున్నారని లబ్ధిదారుల ఆరోపణ
చిల్లర తెస్తేనే ఇస్తామంటున్న బీపీఎంలు

నకిరేకల్ : ఓ గ్రామంలో పింఛన్ తీసుకునేందుకు వేలిముద్ర వేస్తున్న పింఛనుదారుడు(ఫైల్)

నకిరేకల్, జూలై 28 : చిల్లర సాకుగా చూపుతూ ఆసరా పింఛన్లలో రూ.6 ఎగవేస్తున్నారన్న ఫిర్యాదులు నకిరేకల్ సబ్ పోస్టాఫీసు పరిధిలో అందుతున్నాయి. నకిరేకల్ ఎస్‌ఓ కింద 18 బ్రాంచీ పోస్టుఫీసులు ఉన్నాయి. వీటికి ఒక్కో బ్రాంచికి ఒక్కో పోస్టు మాస్టరు ఉన్నారు. నకిరేకల్ మండలంలో 17 గ్రామపంచాయతీలకు 1,861 వృద్ధాప్య (రూ.2,016), 1,588 వితంతు (రూ.2,016), 971 వికలాంగులు (రూ.4,016), 407 గీతకార్మికులు (రూ.2,016), 63 చేనేత కార్మికులు (రూ.2,016), 125 ఒంటరి మహిళలు (రూ.2,016)కలిపి మొత్తం 5,015 మందికి నెలకు రూ.1,19,91,760 అందజేయాల్సి ఉంది. ఈ పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం బ్రాంచీ పోస్టు మాస్టర్(బీపీఎం)ల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నది. లబ్ధిదారులకు పింఛను ఇచ్చే క్రమంలో చిల్లర తెస్తేనే రూ. 6 ఇస్తామని బాహటంగానే పింఛనుదారులకు, వారిపై దురుసుగా ప్రవర్తించడం గమనార్హం. చేసేదేమీ లేక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు వెనుదిరిగిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక శాతం గ్రామాల్లో బీపీఎంలు చిల్లర సాకుగా చూపి రూ. 6 ఇవ్వకపోవడం వల్ల నకిరేకల్ మండలంలో నెలకు రూ. 30,090, సంవత్సరానికి రూ.3,61, 080 డబ్బులు మాయమవుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. సంప్రదాయంగా పెట్టిన రూ. 16లో రూ. 6 ఇవ్వకుం డా పంపిస్తున్నారంటూ వృద్ధులు, దివ్యాంగులు చెప్పుకొస్తున్నారు. పింఛను మొత్తం రూ.16తో సహా అడిగి తీసుకోవాలని, మధ్య దళారీలను నమ్మవద్దని, పింఛను పొందేందుకు ఎవరికి ఎలాంటి సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదని డీఆర్డీఓ నాగిరెడ్డి పదే పదే చెబుతున్నప్పటికీ ఇలాంటి సంఘటన జరగడం గమనార్హం.

మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం

గ్రామాలలో బ్రాంచీ ఆఫీసుల నుంచి రూ.16 గాని, రూ.6 గాని ఇవ్వడం లేదని ఇంతవరకు మా దృష్టికి రాలేదు. ఒకవేళ ఫిర్యాదు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. ప్రతి బ్రాంచీకి మూడు నెలలకు ఒకసారి తనిఖీ నిర్వహిస్తాం. బ్రాంచీల వారీగా డబ్బులు పంపిస్తాం. బీపీఎంలు వాటిని పింఛనుదారులు అందజేస్తారు. పైన ఉన్న రూ.16 గానీ, రూ.6 గానీ పింఛనుదారులకు ఇవ్వాలని బీపీఎంలను ఆదేశించాం.

– ఎంఎ వేణుశర్మ, నకిరేకల్

సూర్యాపేటలో ఉమ్మడి జిల్లాస్థాయి చెస్ పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న అనిల్‌కుమార్

బొడ్రాయిబజార్, జూలై 28 : రాడికల్ చెస్ అకాడమీ సూర్యాపేట ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 7, 9,11,13,15 చెస్ పోటీలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ జిల్లా అధ్యక్షుడు ఎడవెల్లి అనిల్‌కుమార్ మాట్లాడుతూ చెస్ పోటీలల్లో 140 మంది, చిత్రలేఖనం 225, వ్యాసరచన పోటీల్లో 134 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. విజేతలకు మెడల్స్, ప్రోత్సహక బహుమతులు అందించారు. పిల్లలను సెల్‌ఫోన్ నుంచి దూరంగా ఉంచేందుకు రాడికల్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి ముత్తయ్య, సీతారామాచారి, భిక్షపతి పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే సామేల్ పరామర్శ

ఎల్లమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి, జూలై 28 : మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన గడ్డం ఎల్లమ్మ ఇటీవల మృతి చెందింది. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం గ్రామానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. కోడూరు గ్రామానికి చెందిన చెంచల అనసూయ మృతి చెందగా.. ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేదర్‌రెడ్డి, నాయకులు ఇందుర్తి వెంకటరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, మధుకర్‌రెడ్డి ఉన్నారు.

నాగారం : మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన అంబటి వెంకటయ్య మృతి చెందగా..ఎమ్మెల్యే సామేల్ అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తొడుసు లింగయ్య, శ్రీనివాస్, నరేశ్ ఉన్నారు.

బిల్లులు చెల్లించిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి

● మాజీ సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షుడు యాకునాయక్

తుంగతుర్తి, జూలై 28 : గ్రామ పంచాయతీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించిన తరువాతే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని మండల మాజీ సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు లకావత్ యాకునాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం నుంచి గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డు, వైకుంఠ ధామం, ట్రాక్టర్ నిర్వహణ, వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, మిషన్ భగీరథ, బోరు మోటరు, పారిశుధ్య పైపుల లీకేజీ మరమ్మతు పనులకు ఎంబీ రికార్డు చేసిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తమ పదవీ కాలం అయిపోయినప్పటికీ బిల్లులు రాక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. సర్పంచుల బిల్లులు చెల్లించని పక్షంలో ఆగస్టు 2న సెక్రటేరియట్ ముందు గాంధేయ మార్గంలో నిరసన తెలుపనున్నట్లు చెప్పారు.

ఘనంగా తిరుపతమ్మ బోనాలు

మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు

మఠంపల్లి, జూలై 28 : మండల కేంద్రంలోని గోపయ్య సమేత తిరుతమ్మ తల్లి ఆలయంలో ఆదివారం బోనాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆషాడమాసం సందర్భంగా మహిళలు బోనాలతో తరలివచ్చి దేవతకు నైవేద్యం సమర్పించారు. పూజారి స్వామి అమ్మవార్ల విగ్రహాలను వివిధ రకాల కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు కంటు వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు నైవేద్యం

హుజూర్‌నగర్ : ఆషాడ మాసం చివరి ఆదివారం కావడంతో పట్టణంలోని పెద్ద ముత్యాలమ్మ తల్లి ఆలయానికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. శైవక్ వనిత శక్తి కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పిండి వంటలు, సారె సమర్పించి ఒడి బియ్యం పోశారు. సకాలంలో వానలు కురువాలని, పంటలు బాగా పండాలని వేడుకున్నారు. కార్యక్రమలో వనితా శక్తి హుజూర్‌నగర్ అధ్యక్షురాలు త్రిపుర మల్ల నాగలక్ష్మి, కార్యదర్శి తమ్మన సుజాత, కోశాధికారి ఉప్పల పద్మ, మహిళలు పాల్గొన్నారు.

పర్సు దొంగిలించిన వ్యక్తి పోలీసులకు అప్పగింత

దొంగను వెంబడించి పట్టుకున్న మహిళ

నేరేడుచర్ల, జూలై 28 : బస్సు ఎక్కుతున్న మహిళా సంచిలో ఉన్న పర్సును దొంగిలించిన వ్యక్తిని సదరు మహిళ వెంబడించి మరీ పట్టుకుంది. స్థానికుల సాయంతో పోలీసులకు అప్పగించింది. ఈ ఘటన నేరేడుచర్ల పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు మండలానికి చెందిన చిమ్మటి భవాని పాలకవీడు మండలంలోని కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న తన కూతురిని చూసేందుకు వచ్చింది. కూతురుతో కలిసి మాట్లాడిన అనంతరం ఇంటికి వెళ్లేందుకు నేరేడుచర్ల పట్టణంలోని హుజూర్‌నగర్ బస్టాప్ వద్ద బస్సు ఎక్కుతున్న సమయంలో నల్లగొండకు చెందిన సంపంగి రవి ఆమె సంచిలోంచి పర్సును దొంగిలించాడు. గమనించిన సదరు మహిళ బస్సు ఎక్కకుండా అతడిని వెంబడించి పట్టుకుంది. చుట్టుపక్కల ప్రజలు అక్కడికి చేరుకొని దొంగ జేబులు గాలించగా పర్సు దొరికింది. దాంతో స్థానికులు 100నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక పోలీసులు వచ్చి

అతడిని స్టేషన్‌కు తీసుకెళ్లారు. భవాని ఫిర్యాదు మేరకు రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవీందర్‌నాయక్ తెలిపారు.

PUBLIC NOTICE

We hereby inform the public that our client intends to purchase the immovable properties detailed below from their respective owners: **1. Mr. Praveen Kumar Reddy Koya** S/o. K. Amrutha reddy (Owner of Plot No. 4651 North Part) **2. Mr. Munikuntla Sandeep Kumar Goud** S/o.M.Sahadev Goud (Owner of Plot No. 4651 South Part) Both owners have declared themselves as the sole and absolute owners of the properties, which are free from encumbrances and claims.

SCHEDULE OF PROPERTIES:

Property (i): Plot No. 4651 (North Part), 133.33 sq. yds (111.46 sq. meters), Survey No. 82, Toopranpet Village, Choutuppal Revenue Mandal, Yadadri-Bhuvangiri District. Boundaries: North - Plot No. 4650, South - Plot No. 4651 South Part, East - Plot No. 4662, West - 100' Wide Road. Property (ii): Plot No. 4651 (South Part), 133.33 sq. yds (111.46 sq. meters), Survey No. 82, Toopranpet Village, Choutuppal Revenue Mandal, Yadadri-Bhuvangiri District. Boundaries: North - Plot No. 4651 North Part, South - Plot No. 4652, East - Plot No. 4662, West - 100' Wide Road. Any person or entity claiming any right, title, interest, or encumbrance on these properties must notify the undersigned with details and supporting documents within 7 days of this notice. Failure to do so will be deemed as acceptance of the properties being free from any claims, allowing my client to proceed with the purchase. Any objection/s and/or claims received after the expiry of the period mentioned above shall neither be entertained nor be binding on our client.

Date: 28.07.2024
Place: Hyderabad

Sd/- **M. ASHOK,**
Advocate
Office: Plot No. 12, Sri Ram Nagar Colony, L. B. Nagar, Hyderabad-500074.
Ph. no. 9494353597

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

WALK-IN INTERVIEW

Vice - Principal (High School),– M.Sc with B.Ed. Graduates having a minimum of 5 to 6 years' experience (Excellent Academic track with exposure to School Curriculum, Co-Curricular and Extra-Curricular Activities is mandatory) in a reputed School.

Candidates meeting the above criteria may walk-in for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 30th & 31st July 2024 (Tuesday & Wednesday)** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.

Contact No: +91 9490436818 or +91 7997991494.